## సీతారంపురం

# శ్రీమంతుడు

- సొంత ఖర్చులతో గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణం
- నిరుపేదలకు తనవంతు సహకారం
- బొడ్రాయి ప్రతిష్టాపనకు ఏర్పాట్లు



**పరకాల ప్రత్యేక ప్రతినిధి, జూన్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**



రోడ్డు నిర్మాణం చేస్తున్న కుమార్



నూతన రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కుమార్

ఎంత ఎత్తుకు ఎదిగినా ఎన్ని కోట్లు సంపాదించినా కన్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి రూపాయి ఖర్చు పెట్టాలంటే ఎంతో మంది వెనుకడుగు వేసే రోజులున్న ప్రస్తుత కాలంలో పెద్దగా భూములు, జాగలు లేకున్నా గ్రామానికి ఏదో రకంగా సేవ చేయడంతోపాటు అభివృద్ధి చేసి చరిత్రలో నిలిచిపోవాలని ఓ యువకుడు ముందుకు వచ్చి లక్షల రూపాయలు పెట్టుబడి పెడుతూ తనకున్న యంత్రాల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా పయనిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే పరకాల విలీన గ్రామం సీతారాంపురం గ్రామానికి చెందిన నల్లెల్ల కుమార్ (ఎల్లస్వామి) లక్ష్మయ్య- లక్ష్మీ దంపతులకు ఏకైక కుమారుడు. తమ కుటుంబంలో అందరికంటే చిన్నవాడు. చదువు ఏమాత్రం అబ్బలేదు. కొన్ని రోజులపాటు జులాలు గా తిరిగి చివరకు ఇంటికి చేరుకొని తనకున్న తెలివితేటలతో బ్యాంకు, ఫైనాన్ల ద్వారా రుణాలు పొంది ట్రాక్టర్, జేసీబీలు కొనుగోలు చేసి తన వ్యాపారాన్ని ప్రారంభించాడు. నలుగురికి ఉపాధి కల్పించాలని పాడి పరిశ్రమలో భాగంగా ఆర్మూరు నుంచి గేదెలను తీసుకొచ్చి డైరీ ఫాం ఏర్పాటు చేశాడు. తనకొచ్చే సంపాదనతో మరి కొందరి వ్యవసాయ భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావడంతో ఒకప్పుడు ఏమి లేని కుమార్ నలుగురికి ఆదర్శంగా నాలిచాడు. గ్రామానికి ఏదో రకంగా సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన దేవాలయాలను పునర్నిర్మించాలని ఆలోచిం చాడు.

### సొంత ఖర్చులతో దేవాలయ పునర్ నిర్మాణం

గ్రామంలో ఉన్నటువంటి పోచమ్మ, మైసమ్మ, దుర్గమ్మ, మడేలయ్య దేవాలయాలను పునర్ నిర్మిం చాలని ఆలోచించాడు. గ్రామంలోని పెద్ద మనుషులను విచారించాడు. నాలుగు రూపాయలు లేనిది దేవాలయాలు అభివృద్ధి జరగదని గ్రామంలో ఎవరూ ముందుకు రారని చెప్పారు. దీంతో కుమార్ వెనుకడుగు వేయకుండా గ్రామంలో ఉన్న హామీ ఇచ్చి గత 20 రోజుల క్రితం పూజారుల సమక్షంలో పురాతనమైన ఆలయాలకు ముగ్గులు పోయించి నిర్మాణ పనులను పూర్తి చేయిస్తున్నాడు. అంతే కాకుండా దుర్గమ్మ దేవాలయానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడం తో 30 ఫీట్ల వెడల్పుతో కిలోమీటర్తో తనకున్న ట్రాక్టర్, జేసీబీల ద్వారా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇదే కాకుండా గ్రామంలో తాతల నాటి కాలంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిష్టాపన చేయాలనే సంకల్పంతో గ్రామంలోని కొంతమంది సహకారంతో బొడ్రాయికి సం బంధించిన విగ్రహాలను సైతం కొనుగోలు చేయించాడు. త్వరలోనే గ్రామ దేవతల గుడి నిర్మాణాలు పూర్తి చేసి దేవతల విగ్రహాల ప్రతిష్టాపనలో భాగంగా బొడ్రాయి ప్రతిష్టాపన కూడా చేపట్టడం కోసం ఏర్పాట్లు చేస్తున్నాడు. ఇదే కాకుండా గతంలో గ్రామం నుంచి తాటివనంకు వెళ్లేందుకు రైతులకు, గౌడలకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో సొంత ఖర్చులతో గుంతలు పూడ్చి నలుగురికి ఆదర్శంగా నిలిచాడు. గ్రామంలో ఎవరి ఇంట్లోనైనా పండగ జరిగినా లేదా ఏ కార్యక్రమం జరిగినా తన వంతు సహకారం నిరుపేదలకు అందిస్తూ గ్రామం నుంచి ఏ ఒక్క రూపాయి ఆశించకుండా సేవ చేస్తున్నాడు.



గ్రామంలో నిర్మాణం చేస్తున్న పోచమ్మ గుడి